మహిళల ఆర్థిక స్వావలంబన

- సీఎం జగన్ పాలనలోనే సాకారం
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



రైతు భరోసా కేంద్రం భవనం వద్ద ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు



మహిళలకు చేయూత మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పద్మనాభం : సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పాం(డ్రంగిలో శనివారం నాలుగో విడత చేయూత పథకం కింద 3,963 మంది మహిళలకు మంజూరైన రూ.7,43,06,250 మెగా చెక్కును ఆయన అందజేశారు. రూ.21 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణమాఫీ చేస్తానని ఇచ్చిన హామీని మాట తప్పకుండా ఆసరా పథకం కింద మాఫీ చేశారన్నారు. చంద్రబాబు రుణ మాఫీ చేస్తానని చెప్పి మహిళలను మోసం చేశారని ఆరోపించారు. చంద్రబాబు పాలనలో రేషన్ డిపో వద్ద గతంలో ఒక పూట క్యూలో నిలబడాల్సి వచ్చేదని, పింఛన్ కోసం పంచాయతీ కార్యాలయం వద్ద రోజంతా నిరీక్షించే వారన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన రెడ్డి రేషన్, ఫించన్ డబ్బులను నేరుగా ఇంటికే పంపిస్తున్నారని కొనియాడారు. పైసా లంచం తీసుకోకుండా అర్హతనే ప్రామాణికంగా తీసుకుని అన్ని పార్టీల వారికి సంక్షేమ పథకాలు ఇళ్ల ముంగిటకు అందిస్తున్నామన్నారు. నెల రోజుల్లో ఎన్నికలు రాబోతున్నందున సీఎం జగన్ మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. జగన్ పాలనలోనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. చంద్రబాబు తులం బంగారం ఇస్తామని చెప్పినా టీడీపీకి ఓటు వేయెుద్దని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శోభారాణి, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, పాం(డ్రంగి సర్పంచ్ పల్లి ఝాన్సీ, ఎంపీటీసీ సభ్యురాలు పిన్నింటి నారాయణమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు అముజూరి అప్పారావు, సిరుగుడి ఆదినారాయణ, కొత్తపల్లి సత్యనారాయణ, మరగడ అప్పారావు, పాల్గొన్నారు.

మటన్ వ్యాపారంతో ఉపాధి



తాను పద్మావతి స్వయం సహాయక సంఘం గ్రూపులో సభ్యురాలిని. తనకు ఇంత వరకు మూడు విడతలుగా చేయూత పథకం కింద రూ.56,250 వచ్చింది. త్వరలో నాలుగో విడత కూడా రూ.18,750 అందనుంది. ఆసరా పథకం ద్వారా నాలుగేళ్లు రూ.41,588 రుణ మాఫీ చేశారు. తాను ఈ సొమ్ముతో మటన్ వ్యాపారం చేసుకుంటున్నా. తన కుమార్తె మదీనమ్మ సర్జరీ కోసం ఆరోగ్య శ్రీ కింద రూ.50 వేలు ఇచ్చారు.

– షేక్ వెంకటలక్ష్మి, రెడ్డిపల్లి

జగన్ మేలు మరువలేనిది



పద్మావతి స్వయం సహాయక సంఘంలో తాను సభ్యురాలిని. తనకు మూడేళ్లు రుణ మాఫీ మొత్తం రూ.41,588 వచ్చింది. చేయూత పథకం కింద మూడేళ్లు రూ.56,250 వచ్చింది. ఈ డబ్బులతో గొ(రైలు కొనుగోలు చేశాను. వాటి ద్వారా పుట్టిన గొ(రై పిల్లలు అమ్ముకుని ఉపాధి పొందుతున్నా. ఇంత వరకు తనకు వీటి ద్వారా రూ.30వేలు ఆదాయం వచ్చింది.

– కోన నరసమ్మ, రెడ్డిపల్లి

విజయమే లక్ష్యంగా పనిచేయాలి



భీమిలి క్యాంప్ కార్యాలయంలో బూత్ కమిటీ అధ్యక్షులతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస : రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. భీమిలిలోని తన క్యాంప్ కార్యాలయంలో బూత్ కమిటీల అధ్యక్షులతో శనివారం ఆయన సమావేశమై మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అత్యధిక మెజారిటీ సాధనకు వ్యూహాలు తెలియజేశారు. నియోజకవర్గంలో 30 ఏళ్లలో జరగని అభివృద్ధి ఈ అయిదేళ్ల సీఎం వైఎస్ జగన్ పరిపాలనలో జరిగిందన్నారు. మొత్తం రూ.2,700 కోట్లతో అభివృద్ధి చేశామని, సంక్షేమ పథకాల కోసం రూ.2 వేల కోట్లకుపైగా ఖర్చు చేశామన్నారు. ప్రజలను ఓటు అడిగే హక్కు వైఎస్సార్ సీపీకే ఉందన్నారు. ప్రతిపక్షాల ఆరోపణలు తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ రీజినల్ యూత్ కో ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివ నందీష్, జిల్లా వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ దాట్ల పెదబాబు, ఎంపీపీ కె.రాంబాబు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సమ్మిడి శ్రీనివాసరావు, లచ్చుబుగత జగదీశ్వరరావు, ఉండబట్ల చిన్నారావు, నాయకులు చిల్ల సూర్యనారాయణరెడ్డి, నమ్మి మాధవ, సరగడ నాగిరెడ్డి, జగన్నాథ ఎల్లాజీ, పూసర్ల ఎర్రయ్య, చేట్ల శ్రీనివాసరెడ్డి, శీరపు నరసింహారావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



నగదు అందజేస్తున్న శేరిఖండం సర్పంచ్ చిన్నారావు, తులసిబాబు

పద్మనాభం : మండలంలోని శేరిఖండలో మాజీ సర్పంచ్ పుప్పాల ఆదినారాయణ వర్ధంతి సందర్భంగా రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పది మంది మెరిట్ విద్యార్థులకు శనివారం నగదు పోత్సాహకాలు అందజేశారు. ఆదినారాయణ కుమారుడు పుప్పాల తులసిబాబు సమకూర్చిన రూ.10వేలును ఆరు నుంచి పదో తరతగతి వరకు చదువుతున్న పది మంది విద్యార్థులకు రూ.1000 చొప్పున అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లంటి చిన్నారావు, హెచ్‌ఎం ఎం.సన్యాసిరావు, ఆదినారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విజేతలకు నగదు బహుమతులు పంపిణీ

పద్మనాభం : పద్మనాభం గోస్తనీ విద్యా పీఠ్‌లో పూర్వ విద్యార్థులైన నరసాపురానికి చెందిన కెల్ల శ్రీను, కిలారి శంకర్ జ్ఞాపకార్థం వారి మిత్రులు శుక్రవారం నిర్వహించిన షటిల్ టోర్నమెంటులో విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ కాళ్ల సూరిబాబు శనివారం నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన మద్ది జట్టుకు రూ.3 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.2 వేలు నగదు బహుమతి, మెమెంటోలు అందజేశారు. ఈ సదర్భంగా మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహంచారు.

ఇంటి పట్టాల పంపిణీ నేడు

తగరపువలస: భీమిలి మండలం తాటితూరులో ఆదివారం మధ్యాహ్నం జగనన్న చేయూత, ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి మండలంలోని 16 పంచాయతీల లబ్ధిదారులు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

యువకుడు అదృశ్యం



ఇల్లమ్మ

పద్మనాభం : మండలంలోని మద్ది గ్రామంలో ఒక యువకుడు అదృశ్యమైనట్టు పద్మనాభం పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి. మద్ది గ్రామానికి చెందిన బుగత వినోదిని అనే మహిళకు అదే గ్రామానికి చెందిన కనకల ఇల్లమ్మ అనే వ్యక్తితో ఏడాది క్రితం వివాహమైంది. ఈ నెల 6న 11 గంటల ప్రాంతంలో ఇల్లమ్మ విశాఖపట్నంలో పరీక్షకు వెళ్తున్నట్లు భార్యకు చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తిరిగి ఇంత వరకు ఇంటికి రాలేదు. ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంది. దీనిపై వినోదిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నూకాలమ్మ ఆలయ పాలక వర్గం పదవీకాలం పొడిగింపు



ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో నూకాలమ్మ ఆలయ పాలకవర్గ సభ్యులు

తగరపువలస : భీమిలి నూకాలమ్మ ఆలయ పాలకవర్గం పదవీ కాలాన్ని మరో రెండేళ్లు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాలకవర్గ సభ్యులను శనివారం అభినందించారు. చైర్మన్‌గా వాసుపల్లి కొండబాబు (నితిన్), ధర్మకర్తలుగా ముక్కి శ్రీను, ఏనుగుతల సూర్యనారాయణ, కుంకుపూడి నూకరత్నం, గుర్ల శారద, కందివలస స్నేహలత, దవళ అరుణ కొనసాగనున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు అల్లిపల్లి నరసింగరావు, మైలపల్లి షణ్ముఖరావు, వాసుపల్లి ఎల్లాజీ, ప్రకాశరావు పాల్గొన్నారు.

మార్మోగిన శివనామస్మరణ



రుద్రహోమం నిర్వహిస్తున్న అర్చకుడు వెంకటరమణ శర్మ



పూజలందుకున్న శివయ్య



అభిషేకం అనంతరం మానం ఆంజనేయులు కాలనీ మహా కామేశ్వరుడు

తగరపువలస : మహా శివరాత్రి వేడుకలు భీమిలి నియోజకవర్గంలో శుక్రవారం రాత్రి పలుచోట్ల భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పగలంతా రుద్రాభిషేకాలతో మహాదేవుని అర్చించిన ప్రజలు, రాత్రి రుద్ర హోమం, మహా మృత్యుంజయ హోమాలను జరిపించారు, రాత్రంతా జాగరణ చేసి భజనలు, శివపంచాక్షరి నామంతో కాలక్షేపం చేశారు. మరికొన్ని చోట్ల ఆటపాటలు, ఉయ్యాల జంపాలతో యువతీ యువకులు ఉర్రూతలూగారు. భీమిలి మండలం లక్ష్మీపురం శ్రీఅయ్యప్పస్వామి సేవాపీఠంలో ధర్మకర్త గాడు తాతినాయుడు ఆధ్వర్యంలో అర్చకుడు పెంట వెంకటరమణ శర్మ మహాన్యాస రుద్రాభిషేకాలు, రుద్రహోమాలు నిర్వహించారు.

కొమ్మాది : మహా శివరాత్రిని పురస్కరించుకుని శివయ్యకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సముద్ర స్నానాలు ఆచరించి శివాలయాలకు చేరుకుని అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఎండాడ, రామాద్రి, మారికవలస, ఉప్పాడ ప్రాంతాల్లో శివనామస్మరణ మార్మోగింది.

మహా కామేశ్వరునికి బియ్యంతో అభిషేకం

మధురవాడ : మహా శివరాత్రి లింగోద్భవ సమయంలో శుక్రవారం అర్ధరాత్రి మధురవాడ ఐటీ సెజ్ జంక్షన్ వద్ద గల మానం ఆంజనేయులు కాలనీలోని శ్రీ లలితా త్రిపుర సుందరీ సమేత మహా కామేశ్వర స్వామి ఆలయంలో భక్తులు 108 కేజీల బియ్యంతో అభిషేకం చేశారు. పంచామృతాలు, చెరకు రసం, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. జిల్లేడు పువ్వులు, మారేడు పత్రాలు సమర్పించి అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు అంపోలు వెంకటరమణమూర్తి శర్మ ఆధ్వర్యంలో బొడ్డేపల్లి సురేష్ పర్యవేక్షణలో పూజలు నిర్వహించారు. అభిషేకం బియ్యంతో శనివారం ప్రసాదం, అక్షింతలు తయారు చేసి భక్తులకు పంచి పెట్టారు.

పద్మనాభంలో అన్నదానం

పద్మనాభం : శివరాత్రి సందర్భంగా పద్మనాభం గ్రామంలోని నారాయణేశ్వర ఆలయం వద్ద భారీ అన్నదానం ఏర్పాటు చేయగా ఎంపీపీ కంటుబోతు రాంబాబు ప్రారంభించారు. పద్మనాభంతోపాటు పరిసర ప్రాంత గ్రామాలైన కృష్ణాపురం, మద్ది, అర్చకునిపాలెం, ఇసకలపాలెం గ్రామాల భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు తాలాడ పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పంటలకు గిరాకీ



డ్రమ్ములు, టార్పాలిన్లు అందిస్తున్న ఎంపీపీ రాంబాబు

పద్మనాభం : ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉందని ఎంపీపీ కంటుబోతు రాంబాబు అన్నారు. మండలంలోని కొత్త కొవ్వాడలో శనివారం ఏడు గ్రామాలకు చెందిన 162 మంది ఎస్సీ రైతులకు డ్రమ్ములు, టార్పాలిన్లు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా డ్రమ్ములు, టార్పాలిన్లు అందజేస్తున్నట్టు తెలిపారు. డ్రమ్ముల్లో కషాయం తయారు చేసుకుని పంటలకు జల్లాలని సూచించారు. రైతులు పండించే ప్రకృతి వ్యవసాయ పంటలకు ప్రభుత్వం గుర్తింపు సర్టిఫికెట్లు కూడా ఇస్తుందన్నారు. ఎస్ఎఫ్ఏ చక్రి, డీఎంఎంటీ బోని దుర్గారావు, పొన్నకాయల వెంకట పైడిరాజు పాల్గొన్నారు.

ఓటర్ల డేటాతో టీడీపీ నాయకులు హల్‌చల్

తగరపువలస : భీమిలి నియోజకవర్గంలో టీడీపీ నాయకుల పేర్లతో అపరిచిత వ్యక్తులు ఓటర్ల డేటాతో ఇళ్లలోకి చొరబడి హల్‌చల్ చేస్తున్నారు. ఇంటిలో ఓటర్ల వివరాలు తెలుపుతూ వారి ఫోన్‌కు వచ్చే ఓటీపీ నంబర్ చెప్పాలంటూ రుబాబు చేస్తున్నారు. ఓటీపీ నంబర్లు చెప్పని వారిని గద్దిస్తున్నారు. ఇటీవల భీమిలి మండలం కొత్త మూలకుద్దులో ఇదేవిధంగా గుర్తు తెలియని వ్యక్తులు, స్థానిక టీడీపీ సానుభూతిపరుల సాయంతో ల్యాప్‌టాప్‌లు, టాబ్‌లలో పొందుపరచిన సమాచారంతో వివరాలు సేకరించారు. ఓటీపీ నంబరు చెప్పాలని అక్కడి వారిపై ఒత్తిడి చేయడంతో బాధితులు వైఎస్సార్‌సీపీ నాయకులకు ఫిర్యాదు చేశారు. దీంతో నాయకులు వచ్చి వార్నింగ్ ఇవ్వడంతో పరారయ్యారు. శనివారం కూడా నమ్మివానిపేట కాలనీలో నలుగురు యువకులు సూపర్ సిక్స్ పథకాల పేరుతో సర్వే నిర్వహించారు. ఒక ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి ఇంటికి వెళ్లి మహిళను ఓటీపీ చెప్పాలని ఒత్తిడి చేశారు. వీరిలో రాయుడు అనే వ్యక్తి ఉన్నట్టు తెలిసింది. ఆ మహిళ ఓటీపీ చెప్పేందుకు నిరాకరించడంతో బెదిరింపులకు దిగారని సమాచారం. ఇలాంటి గుర్తు తెలియని వ్యక్తులతో మాట్లాడవద్దని, ఎలాంటి సమాచారం ఇవ్వకూడదని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరుతున్నారు.

సేవాభావం పెంపొందించుకోవాలి



దాకమర్రిలో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో విద్యార్థులు

తగరపువలస: విద్యార్థులు సేవాభావం అలవరచుకుని సమాజ అభివృద్ధికి దోహదపడాలని భీమిలి మండలం దాకమర్రి సర్పంచ్ చెల్లూరి పైడప్పడు కోరారు. దాకమర్రి రఘు ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించనున్న ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి బి.ఎస్.వెంకటరెడ్డి మాట్లాడుతూ వారం రోజులపాటు పరిశుభ్రత, మొక్కలు నాటడం, వైద్యశిబిరం, ఉన్నతవిద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన, స్కిల్ ఇండియా, డిజిటల్ అక్షరాస్యత, ఓటు రిజిస్ట్రేషన్, యోగా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పంచాయతీ ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి నగేష్, పంచాయతీ కార్యదర్శి డి.రఘునాథబాబు, చెల్లూరి సంతోష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ సాయికి ఘన నివాళి



బక్కన్నపాలెంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు, మాతృశ్రీ ప్రతినిధులు

మధురవాడ : హత్యకు గురైన మధురవాడ బక్కన్నపాలెంకి చెందిన ఫొటోగ్రాఫర్ సాయి పవన్ కళ్యాణ్‌కి గ్రామస్తులు, యువత కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. మాతృశ్రీ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పోతిన శివ ఆధ్వర్యంలో పీఎం పాలెం ఆఖరి బస్టాప్ నుంచి బక్కన్నపాలెం వరకు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోతిన శివ, సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, పోతిన అనురాధ తదితరులు మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సాయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బక్కన్నపాలెంలో గల సాయి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

భద్రత, పర్యావరణంపై ప్రత్యేక దృష్టి

- ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నారావు
- ముగిసిన జాతీయ భద్రత వారోత్సవాలు

పరవాడ: భద్రత, పర్యావరణంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నారావు సూచించారు. జాతీయ భద్రత వారోత్సవాల ముగింపు సందర్భంగా సింహాద్రి ఎన్టీపీసీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ విభాగంలో సింహాద్రి ఎన్టీపీసీ చేస్తున్న కృషిని అభినందించారు. భద్రత, ఆరోగ్యం, పర్యావరణ సమస్యలపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఓ అండ్ ఎం జీఎం సురేష్ జాన్‌డేవిడ్ మాట్లాడుతూ సింహాద్రిలో ప్రమాద రహిత పని వాతావరణాన్ని పెంపొందించడానికి యాజమాన్యం కట్టుబడి ఉందన్నారు. ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని ఉద్యోగులు, కార్మికులు ఆపరేషన్ జీఎం టి.ఆర్.రాజగోపాలన్ చెప్పారు. భద్రత వారోత్సవాల్లో ఉద్యోగులు, పాఠశాలల పిల్లలకు నిర్వహించిన వ్యాసరచన, భద్రత పోటీలు, సేఫ్టీ క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జీఎం పద్మప్రియ, హెచ్‌ఆర్ హెడ్ బి.బి పాత్ర, సీఐఎస్ఎఫ్, కాంట్రాక్టు అసోసియేషన్లు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఫలించిన ఇరవై ఏళ్ల నిరీక్షణ

సత్యనారాయణపేట కొండవాలుకు మెట్ల నిర్మాణం



ప్రైవేట్ మార్కెట్ పక్కన రహదారి నుంచి నిర్మించిన మెట్ల మార్గం



కొండవాలు పైభాగంలో నిర్మించిన మెట్లు



మరొక మార్గంలో మెట్ల నిర్మాణానికి చదును చేసిన భాగం

తగరపువలస : జీవీఎంసీ రెండో వార్డు సత్యనారాయణపేట ప్రైవేట్ మార్కెట్ వైపు కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న 200 కుటుంబాల వారు తమ ఇళ్లకు చేరుకోవడానికి సరైన వసతులు లేక ఇబ్బందులు పడేవారు. పాతికేళ్ల క్రితం టీడీపీ హయాంలో నాణ్యత లేకుండా నిర్మించిన మెట్ల మార్గం వెనువెంటనే శిథిలమైపోయి రాళ్లు తేలిపోయేవి. వర్షం కురిస్తే కొండ కింద భాగం నుంచి ఇళ్లకు, ఇళ్ల నుంచి కిందకు చేరుకునే అవకాశం ఉండేది కాదు. ఈ వాలు ప్రాంతంలో నివశించే వారంతా చిరు వ్యాపారులు, దినసరి కూలీలే కావడంతో కొండవాలు ప్రాంతంలో మెట్లమార్గం శిథిలమైపోయినా గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో శిథిలమైన ఈ మెట్ల మార్గంలో పలుమార్లు ఇక్కడి వారు కిందకు జారిపడిన సందర్భాలు కూడా ఉన్నాయి.

వైఎస్సార్‌సీపీ పాలనలో తీరిన కల..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భీమిలి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అయ్యాయి. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పలుమార్లు ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు వాలు ప్రాంతంలో నివశించే వారి సమస్యలు గుర్తించారు. మొదటి విడతగా అక్కడ మెట్ల నిర్మాణానికి రూ.14 లక్షలు మంజూరు చేశారు. తర్వాత అనివార్య కారణాలతో కొంత మేరకు నిర్మాణం జరిగాక పనులు నిలిచిపోయాయి. అనంతరం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంతంలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు పర్యటించినప్పుడు... సమస్య పూర్తి పరిష్కారానికి రూ.8.50 లక్షలు మంజూరు చేశారు. దీంతో మెట్ల నిర్మాణం చకచకా సాగిపోతోంది.

మా కష్టాలు గుర్తించింది వైఎస్సార్‌సీపీయే..



గత ఇరవై ఏళ్లుగా కొండవాలు ప్రాంతంలో ఉంటున్న మా ఇళ్లకు చేరుకోవడానికి ఇబ్బంది పడేవాళ్లం. గత ప్రభుత్వాలు మమ్మల్ని పట్టించుకున్న దాఖలాలు లేవు. సీఎం వైఎస్ జగన్‌తోనే మా కష్టాలు తీరాయి.

– షేక్ సుబానా, సత్యనారాయణపేట

ఇప్పుడు చాలా బాగుంది



మెట్లు శిథిలమైనప్పుడు కింద నుంచి తాగునీరు, సామాన్లు మోసుకోవడానికి ఇబ్బంది పడేవాళ్లం. దీనికితోడు చీకటిగా ఉండేది. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శిథిలమైన మెట్లు ఎక్కి మా కష్టాలు చూసి వెంటనే కొత్తవి నిర్మించారు. ఇప్పుడు బాగుంది.

– షేక్ మదీనమ్మ, సత్యనారాయణపేట

ఏ ఎమ్మెల్యే కూడా పర్యటించలేదు



సత్యనారాయణపేట కొండవాలు ప్రాంతం వంటి వెనుకబడిన గ్రామాల్లో గతంలో ఏ ఎమ్మెల్యే కూడా పర్యటించింది లేదు. కేవలం ఓట్ల సమయంలోనే వచ్చేవారు. ప్రస్తుత ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మా సమస్య తెలుసుకుని పరిష్కరించారు.

– తెడ్లాపు అప్పలరాజు, చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి

ఏయూ విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

ఏయూక్యాంపస్: ఆంధ్రవిశ్వవిద్యాలయం జియాలజీ విభాగం విద్యార్థులను వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అభినందించారు. ప్రాంగణ నియామకాలలో భాగంగా విభాగ విద్యార్థులు ఎస్.వి.పి భాగ్యశ్రీ, షేక్ అబిదలు జెడ బల్యూస్ సంస్థలో, ఆర్.స్వరూప ఏక్సెంచర్ సంస్థలో ఎంపికయ్యారు. విభాగ విద్యార్థి ఎస్.పవన్ యూపీఎస్సీ నిర్వహించిన పరీక్షలో జియో సైంటిస్ట్‌గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థులను వీసీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, జియాలజీ విభాగాధిపతి ఆచార్య కె.సత్యనారాయణ రెడ్డి, బీవోఎస్ చైర్మన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నకు విశేషంగా నిత్యకల్యాణం



తలంబ్రాల ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి శనివారం నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టింపజేశారు. విష్వక్సేనపూజ,పుణ్యాహవచనం, కంకణధారణ, సంకల్పం, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉభయదాతలకు కల్యాణ అక్షింతలు, ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.